క్లుప్తంగా

ఆలయ నిర్మాణానికి రూ.51 వేల విరాళం



గురుస్వాములకు విరాళం అందజేస్తున్న మురళి దంపతులు

నందిగామ: అయ్యప్ప ఆలయ పునఃనిర్మాణానికి అంతిరెడ్డిగూడకు చెందిన నీరటి మురళి శుక్రవారం రూ.51వేల విరాళం అందజేశారు. ఈ సందర్భంగా గురుస్వాములు మాట్లాడుతూ.. ఆలయ పునఃనిర్మాణానికి దాతలు, మాలధారణ స్వాములు స్వచ్ఛందంగా ముందుకు రావడం అభినందనీయమన్నారు. మూడు నెలల్లో ఆలయ నిర్మాణం పూర్తి చేసేందుకు కృషి చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో గురుస్వాములు నర్సింహయాదవ్, శ్రీకాంత్, కృష్ణ, మల్లేశ్, రాజ్‌కుమార్, ఆలయ పూజారి షణ్ముఖం, పలువురు మాలధారులు తదితరులు పాల్గొన్నారు.

అయ్యప్ప పడిపూజకు నేతలు



అయ్యప్ప స్వామి పడిపూజకు హాజరైన ఎమ్మెల్యే సబితారెడ్డి

చేవెళ్ల: మండల కేంద్రంతో పాటుగా మండల పరిధిలోని కందవాడలో అయ్యప్ప మహాపడి పూజా కార్యక్రమాన్ని కందవాడ ఎంపీటీసీ మాజీ సభ్యుడు కావలి లక్ష్మీరవీందర్ యాదవ్, కురువ మల్లేశ్ ఆధ్వర్యంలో గురుస్వాములు ఉమాశంకర్‌రెడ్డి, కె.పాండుయాదవ్ సమక్షంలో నిర్వహించారు. ఈ పూజకు మాలధారణ స్వాములు, భక్తులు పెద్ద ఎత్తున హాజరయ్యారు. అయ్యప్పకు పంచామృతాభిషేకం నిర్వహించారు. ఈ పూజలకు మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితారెడ్డి, చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. కార్యక్రమంలో డీసీఎంఎస్ చైర్మన్ పట్లోళ్ల కృష్ణారెడ్డి, శ్రీనివాస్ యాదవ్, మహిపాల్, శబరీష భజన మండలి సురేష్‌గౌడ్, విశ్వనాథ్, కుమార్, అయ్యప్ప స్వాములు ప్రజాప్రతినిధులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

గురుకుల పాఠశాలలో ఆకస్మిక తనిఖీ



కొందుర్గు గురుకుల ప్రిన్సిపాల్ కుర్షీద్‌తో మాట్లాడుతున్న జోనల్ అధికారి నిర్మల

కొందుర్గు: విద్యార్థులు తరుచుగా పాఠశాలకు గైర్హాజరవుతున్నారని.. వారి హాజరు శాతం మెరుగు పరిచేందుకు రూ.50 ఫైన్ వేయాలని గత ప్రభుత్వ హయాంలో నిబంధన ఉండేదని గురుకుల పాఠశాలల జోనల్ అధికారి నిర్మల అన్నారు. శుక్రవారం ఆమె కొందుర్గు సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. గత నిబంధనను ప్రస్తుతం కొనసాగించడం లేదని విద్యార్థులు, తల్లిదండ్రులు ఉపాధ్యాయులకు సహకరించి, విద్యార్థులు హాజరయ్యేలా చూడాలన్నారు. అనంతరం ఆమె విద్యార్థుల సమస్యలను తెలుసుకుని వారికి అందించే వంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా నిర్మల మాట్లాడుతూ.. ప్రస్తుతం పాఠశాల ప్రైవేట్ భవనంలో కొనసాగుతున్నందున ఫర్నీచర్ ఏర్పాటు చేయడం లేదన్నారు. విద్యార్థులకు అందించే భోజనంలో మెనూ తప్పక పాటించాలన్నారు. చలితీవ్రత ఉన్నందున ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ కుర్షీద్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రజలను మోసగించిన పాలకవర్గం

బీఆర్‌ఎస్ మున్సిపల్ అధ్యక్షుడు పత్యానాయక్

ఆమనగల్లు: మున్సిపాలిటీ ఎన్నికల సమయంలో తమను గెలిపిస్తే కేంద్ర ప్రభుత్వం నుంచి రెండు వేల పక్కా ఇళ్లు తీసుకువస్తామని అధికారం చేపట్టిన బీజేపీ ప్రజలను మోసం చేసిందని బీఆర్‌ఎస్ మున్సిపాలిటీ అధ్యక్షుడు పత్యానాయక్ ఆరోపించారు. మున్సిపాలిటీ పాలకవర్గం ఐదేళ్లు పూర్తి కావస్తున్నా ఒక్క ఇల్లు తీసుకురాలేదని ఆయన విమర్శించారు. శుక్రవారం మున్సిపాలిటీ కార్యాలయం ఎదుట ప్రధాన మంత్రి ఆవాస్ యోజన కింద పక్కా ఇళ్లు మంజూరు చేయాలని బీఆర్‌ఎస్ నేతలు ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా పత్యానాయక్ మాట్లాడుతూ.. హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన బీజేపీ నాయకులు ప్రజలను మర్చిపోయారన్నారు. అర్హులైన వారికి ఇళ్లు మంజూరు చేయాలని మున్సిపల్ కమిషనర్ వసంతకు వినతిపత్రం అందించారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు నిరంజన్‌గౌడ్, రఘు, సయ్యద్ ఖలీల్, సాయిలు, వెంకటేశ్, రమేశ్, చంద్రునాయక్, శివకుమార్, సైదులుగౌడ్, రంజిత్, గణేశ్‌నాయక్ పాల్గొన్నారు.

నిలిచిన రోడ్డు నిర్మాణం

- గుంతలమయంగా షాద్‌నగర్–ఆమనగల్లు రోడ్డు
- పనులు త్వరితగతిన పూర్తిచేయాలని ప్రయాణికుల వినతి



కమ్మదనం-కేశంపేట రోడ్డు దుస్థితి

కేశంపేట: షాద్‌నగర్ నుంచి ఆమనగల్లు 50 కిలోమీటర్ల దూరం ఆర్‌అండ్‌బీ రోడ్డు ఉంటుంది. ఫరూఖ్‌నగర్, కేశంపేట, తలకొండపల్లి, ఆమనగల్లు మండలాల పరిధిలో గ్రామాలను కలుపుతూ రోడ్డు విస్తరించి ఉంది. షాద్‌నగర్ నుంచి శ్రీశైలం, నాగార్జున సాగర్, నల్గొండ వెళ్లేందుకు ఈ రోడ్డు అనుకూలంగా ఉంటుంది. దీంతో ఈ రోడ్డు ఎప్పుడూ రద్దీగానే ఉంటుంది. గతంలో ఆమనగల్లు నుంచి కేశంపేట వరకు, షాద్‌నగర్ బైపాస్ రోడ్డు నుంచి ఫరూఖ్‌నగర్ మండల పరిధిలోని కమ్మదనం వరకు రోడ్డు నిర్మించారు. కమ్మదనం నుంచి కేశంపేట గ్రామం వరకు రోడ్డు గుంతలయమంగా మారి ప్రయాణికులు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారు.

అర్ధంతరంగా నిలిచిన పనులు

షాద్‌నగర్ బైపాస్ రోడ్డు నుంచి కేశంపేట వరకు 20 కిలోమీటర్ల మేర రోడ్డు నిర్మాణానికి బీఆర్‌ఎస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు రూ.15 కోట్లు మంజూరు చేసింది. షాద్‌నగర్ బైపాస్ రోడ్డు నుంచి ఫరూఖ్‌నగర్ మండల పరిధిలోని కమ్మదనం వరకు బీటీ రోడ్డు నిర్మాణం ఎన్నికలకు ముందే పూర్తవగా కమ్మదనం నుంచి కేశంపేట వరకు నిర్మాణ పనులు నిలిచిపోయాయి.

15 కిలోమీటర్లు గుంతలమయం

ఫరూఖ్‌నగర్ మండల పరిధిలోనలి కమ్మదనం నుంచి కేశంపేట వరకు సుమారు 15 కిలోమీటర్ల దూరం వరకు రోడ్డు పైన ఎక్కడ చూసిన గుంతలే దర్శనమిస్తాయి. ఈ రోడ్డు పైన ప్రయాణించాలంటే ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని వెళ్లాల్సి వస్తోందని వాహనదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రాత్రి వేళ గుంతలు కనబడక ఎన్నో ప్రమాదాలు చోటు చేసుకున్నాయి. కేశంపేట నుంచి షాద్‌నగర్‌కు వాహనాల రద్దీ అధికంగా ఉండడంతో ప్రయాణికులు భయం భయంగా ప్రయాణం కొనసాగిస్తున్నారు.

పనులు త్వరగా పూర్తి చేయాలి



కేశంపేట-షాద్‌నగర్ రోడ్డు పై గుంతలతో తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి. కారు, బైక్‌పై ప్రయాణించాలంటే ఆందోళన చెందుతున్నారు. రాత్రి వేళ గుంతలు కనిపించక ప్రమాదాలు జరగుతున్నాయి. రోడ్డు పనులు త్వరగా పూర్తి చేసి ప్రయాణికుల ఇక్కట్లు తీర్చాలి.

– పల్లె నర్సింగ్‌రావు, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు, కేశంపేట

రోడ్డు బాగుచేస్తాం



ఫరూఖ్‌నగర్ మండలంలోని కమ్మదనం నుంచి కేశంపేట మండల కేంద్రం వరకు రోడ్డు మరమ్మతులు ఉన్నాయి. అర్ధాతరంగా నిలిచిపోయిన రోడ్డు పనులకు రీబీటీ పనులు త్వరలోనే పూర్తి చేయిస్తా.

– వీర్లపల్లి శంకర్, ఎమ్మెల్యే, షాద్‌నగర్ నియోజకవర్గం.

రాజ్యాధికారంతోనే హక్కుల సాధన

బీసీ సేన జాతీయ అధ్యక్షుడు బర్క కృష్ణ

షాబాద్: రాజ్యాధికారంతోనే హక్కులు సాధించుకునేందుకు అవకాశం ఉంటుందని బీసీ సేన జాతీయ అధ్యక్షుడు బర్క కృష్ణ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని నాగర్‌కుంటలో బీసీ సేన గ్రామ కమిటీని ఏకగ్రీవంగా ఎనుకున్నారు. అధ్యక్షుడిగా ఆనందం, ఉపాధ్యక్షులుగా రమేష్‌గౌడ్, మహేందర్, ప్రధాన కార్యదర్శిగా రాకేశ్, కార్యదర్శులుగా వెంటయ్య, కృష్ణయ్య, శ్రీశైలం, రవి, రమేష్, సలహాదారుగా రాజేందర్‌గౌడ్, సభ్యులుగా ప్రసాద్, మల్లయ్య, వెంకటయ్య, ఎల్లయ్య, సత్తయ్య, అంజయ్య తదితరులు ఎనుకున్నారు. ఈ సందర్భంగా కృష్ణ మాట్లాడుతూ.. బీసీలు అన్ని రంగాల్లో రాణించాల్సిన అవసరం ఉందన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసి గెలుపొందాలన్నారు. బీసీల లెక్క తేల్చేందుకు దేశ వ్యాప్తంగా కులగణన చేపట్టాలని.. పంచాయతీరాజ్ ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. 30 ఏళ్లుగా పోరాడుతున్నా బీసీల బిల్లును కేంద్ర ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సేన నాయకులు పాల్గొన్నారు.



నూతన కమిటీకి నియామకపత్రం అందజేస్తున్న బర్క కృష్ణ

ఉపాధ్యాయుల 'అజరామరం'



కొండకల్‌లో పద్యనాటికను ప్రదర్శిస్తున్న ఉపాధ్యాయులు

శంకర్‌పల్లి: మండలంలోని కొండకల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సుప్రసిద్ధ కవి, విశాంత్ర తెలుగు భాషోపాధ్యాయులు, వాగ్గేయకారులు శ్రీ దొరవేటి రచించిన 'అజరామరం' అనే పద్య నాటికను ప్రదర్శించారు. పాత్రధారులుగా పలు పాఠశాలలకు చెందిన ఉపాధ్యాయులు నటించారు. ఈ నాటికకు ప్రముఖ కీబోర్డు ప్లేయర్ శంకర్, తబలా వాయిద్యకారులు రాజశేఖర్, లాల్‌రెడ్డి సంగీతం అందించినట్లు తెలిపారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జీవనజ్యోతి మాట్లాడుతూ.. చారిత్రాత్మక నేపథ్యం కలిగిన నాటికను తమ పాఠశాలలో ప్రదర్శించడం ఆనందాన్ని ఇచ్చిందన్నారు. ఉపాధ్యాయులు కమలేశ్, హనుమంతు, రఘూపోద్దీన్, శ్రీనయ్య, సురేశ్, మజారుల్లా అన్సారీ, శ్రీనివాస్, రెడ్యా రాథోడ్, సుధాకర్ గౌడ్, నవీన్, శ్రీనివాస్ ఎన్నారం, శివరామ్, చిరంజీవులు, హరిచరణ్, హృషికేశ్ తదితరులు పాల్గొన్నారు.

క్రీడలతో స్నేహభావం పెంపొందుతుంది



విజేతలకు బహుమతులు అందజేస్తున్న జైపాల్‌రెడ్డి

కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు జైపాల్‌రెడ్డి

మొయినాబాద్‌రూరల్: క్రీడలతో స్నేహభావం పెంపొందుతుందని కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు కొత్త జైపాల్‌రెడ్డి అన్నారు. అజీజ్‌నగర్ సమీపంలోని ఏఎం క్రికెట్ స్టేడియంలో రెండు రోజులుగా నిర్వహిస్తున్న పీజేఆర్ 14 మెమోరియల్ మండల స్థాయి క్రికెట్ టోర్నీ శుక్రవారంతో ముగిసింది. ఈ సందర్భంగా నిర్వహకుడు జైపాల్ రెడ్డి మాట్లాడుతూ గ్రామీణ యువత క్రీడలపై మరింత పట్టు సాధించాలన్నారు. అనంతరం ఈ టోర్నీలో విజేత జట్టు ఎంఎంఆర్, రన్నరప్ అజీజ్‌నగర్ ఎస్సీ కాలనీ మాణిక్యం జట్టుకు షీల్డ్, నగదు బహుమతి అందజేశారు. ఈ కార్యక్రమంలో నర్సింహారెడ్డి, రాములు, అద్వానీ, చెన్నారెడ్డి, వెంకట్‌రెడ్డి, మైపాల్‌రెడ్డి, నరేందర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

భూ సర్వేచేసి హద్దులు గుర్తించండి

తహసీల్దార్‌కు వినతి



వినతిపత్రం అందజేస్తున్న వెంకమ్మగూడ వాసులు

నందిగామ: మండల పరిధిలోని వెంకమ్మగూడ గ్రామానికి ఆనుకొని సర్వే నంబర్ 37లో ఉన్న లావుని భూమిని సర్వే చేసి హద్దులు గుర్తించాలని కోరుతూ తహసీల్దార్ రాజేశ్వర్‌కు శుక్రవారం గ్రామస్తులు వినతిపత్రం అందించారు. గ్రామానికి ఆనుకొని ఉన్న ఈ భూమి కబ్జాలకు గురవుతోందని, సర్వే చేసి హద్దులు చూపి మిగిలిన స్థలాన్ని గ్రామ పంచాయతీ భవన నిర్మాణానికి కేటాయించాలని వారు వినతిపత్రంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు వీరేందర్ గౌడ్, సాములయ్య, వేణుగోపాల్, దేవేందర్ గౌడ్, రాఘవేందర్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

ప్రతిభా పరీక్షలతో ప్రగతికి మెరుగు

ఎంఈఓ పురందాస్



చేవెళ్ల: ఇంగ్లీష్ ఒలంపియాడ్ పరీక్ష పేపర్లను చూపుతున్న ఎంఈఓ పురందాస్, ఉపాధ్యాయులు

చేవెళ్ల: జీవితంలో ఉన్నత లక్ష్యాన్ని సాధించాలంటే ఆంగ్లం నైపుణ్యాలు అవసరమని మండల విద్యాధికారి పురందాస్ అన్నారు. మండల కేంద్రంలోని ఎంఈఓ కార్యాలయంలో శుక్రవారం ఎస్‌సీఈఆర్‌టీ, ఇంగ్లిష్ లాంగ్వేజ్ టీచర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన తెలంగాణ ఇంగ్లిష్ ఒలంపియాడ్, ఉపన్యాస పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులకు పోటీ పరీక్షలతో ప్రతిభ మెరుగుపడుతుందని చెప్పారు. ఈ సందర్భంగా ఈపోటీలలో ప్రతిభ చూపిన మొదటి, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచిన విద్యార్థులను అభినందించారు ఈ కార్యక్రమంలో జిల్లా ఇంగ్లిష్ లాంగ్వేజ్ టీచర్స్ అసోషియేషన్ కోశాధికారి జి.వీరప్ప, మండల కోఆర్డినేటర్ శంకర్, ఉపాధ్యాయులు బి.శివకుమార్, లత, రేవతి, చాముండేశ్వరి, లక్ష్మి, నరసింహ విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

ఇంగ్లిష్‌పై పట్టు అవసరం



మొయినాబాద్: మాట్లాడుతున్న ఎంఈఓ వెంకటయ్య

మొయినాబాద్: విద్యార్థులు మాతృభాషతో పాటు ఇంగ్లిష్‌పైనా పట్టు సాధించాలని మండల విద్యాధికారి వెంకటయ్య అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని చందానగర్ జెడ్పీహెచ్‌ఎస్‌లో ఇంగ్లీష్ ల్యాంగ్వేజ్ టీచర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మండల స్థాయి ఇంగ్లిష్ ఒలంపియాడ్, స్పీచ్ పోటీలు నిర్వహించారు. మండల పరిధిలోని వివిధ పాఠశాలల విద్యార్థులు పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ పరిపూర్ణంగా ఇంగ్లిష్ నేర్చుకుంటే జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చన్నారు. ఈ సందర్భంగా విజేతలను అభినందించారు. ఈ నెల 17న జరిగే జిల్లా స్థాయి పోటీల్లోనూ ప్రతిభ చాటాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ లక్ష్మణ్, కో కన్వీనర్ అనిత, ఉపాధ్యాయులు ప్రవీణ్, బందయ్య, సరిత, జలీల్, సునీత, కవిత, కమల, సమీనా, జ్యోతి, నారాయణ, మహమూద్, రాములు, మల్లేశ్ తదితరులు పాల్గొన్నారు.



షాబాద్: విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న ఎంఈఓ లక్ష్మణ్‌నాయక్

ఉన్నత శిఖరాలకు ఎదగాలి

షాబాద్: విద్యార్థులు కష్టపడి చదువుకుని ఉన్నత స్థానాలకు ఎదగాలని ఎంఈఓ లక్ష్మణ్‌నాయక్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ఎంఆర్సీ కార్యాలయంలో విద్యార్థులకు ఇంగ్లిష్ ఉపన్యాసం, భాషా పరిజ్ఞానానికి సంబంధించిన మండల స్థాయి ప్రతిభా పోటీలు నిర్వహించారు. అనంతరం విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఘనంగా మహిళా ఉపాధ్యాయ దినోత్సవం



చేవెళ్ల: సావిత్రిబాయి పూలే విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే కాలె యాదయ్య, తదితరులు

సావిత్రిబాయి పూలే జయంత్యుత్సవం చేవెళ్ల, షాద్‌నగర్ నియోజవర్గాల్లో ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయులు మహిళా విద్యకు ఆమె చేసిన కృషిని కొనియాడారు. సావిత్రిబాయి విగ్రహాలకు, చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళి అర్పించారు.

– చేవెళ్ల, షాద్‌నగర్ బృందం



శంకర్‌పల్లి: ప్రభుత్వ ఉద్యోగం సాధించిన పూర్వ విద్యార్థిని జ్యోతిని సన్మానిస్తున్న ఉపాధ్యాయులు



షాద్‌నగర్‌రూరల్: సావిత్రిబాయి పూలే విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే శంకర్



మొయినాబాద్: చందానగర్‌లో ఉపాధ్యాయినులకు సన్మానం



మొయినాబాద్‌రూరల్: హిమాయత్‌నగర్‌లో..



మొయినాబాద్‌రూరల్: ఎన్కెపల్లి జెడ్పీహెచ్‌ఎస్‌లో..



షాబాద్: సర్దార్‌నగర్ పాఠశాలలో..



షాబాద్: బాలుర ఉన్నత పాఠశాలలో..



కొందుర్గు: దళితవాడ ప్రాథమిక పాఠశాలలో..



కొందుర్గు: చౌదరిగూడ జెడ్పీహెచ్‌ఎస్‌లో ..



కొత్తూరు: ఉపాధ్యాయిలను సన్మానిస్తున్న సుదర్శన్‌గౌడ్



షాద్‌నగర్‌రూరల్: ఎంఆర్‌సీ భవనంలో..



షాబాద్: బాలికల పాఠశాలలో నివాళులర్పిస్తున్న కృష్ణ



కేశంపేట: సావిత్రి బాయి పూలే చిత్రపటానికి తహసీల్దార్ తదితరుల నివాళి



షాద్‌నగర్‌రూరల్: ఉపాధ్యాయినుల నివాళి